# తులా'భారం'


డా. కోరాడ వాణీ చలపతిరావు




నేను..చిత్ర..మాన్య వాళ్ల ఇంటికి వెళ్లాం.

నా బెస్ట్ ఫ్రెండ్ మాన్యను కలుద్దామని నేను బయలుదేరుతుంటే..'నేనూ వస్తాను' అని వెంటబడింది చిత్ర.

హనుమంతుడికి తోకలా నేను ఎక్కడికి వెళ్లినా నా వెంట అదీ తయారవుతుంది.



మేము అన్నదమ్ముల పిల్లలం!

పక్కపక్క ఇళ్లలో ఉంటాం!

మా ఇద్దరికీ మధ్య ఐదారు నెలలకన్నా ఎక్కువ తేడా లేదు.

ప్రతి విషయంలో నన్ను అనుకరించాలని చూస్తూ ఉంటుంది. అది 'నేను దానికన్నా కొంచెం అధికం' అన్న భావన దానిలో ఎలా ఏర్పడిందో తెలియదుగానీ పైకి మాత్రం ఆ విషయం బయటపడకుండా జాగ్రత్తపడుతూ వుంటుంది.

అయినా దాని ప్రతి చేష్టలో..మాటలో అంతర్లీనంగా ఆ కాంప్లెక్స్ కనిపిస్తూనే వుంటుంది.

దాన్ని కవర్ చేసుకుని..'నేనే అధికురాల్ని' అన్న ఆభిజాత్యం బయటికి కనిపించేలా అహానికి పోతూ ఉంటుంది.

వ్యక్తులకు స్వభావాలు ఎలా ఏర్పడతాయో..ఆ స్వభావానికి కారణాలు ఏమిటో నేనెప్పుడూ రీసెర్చ్ చేయలేదుగానీ మా కజిన్ చిత్ర స్వభావం మాత్రం నాకు చిత్రంగా కనిపిస్తూ ఉంటుంది.

మాన్య నన్నూ..నా పక్కన మా కజిన్నూ చూసి బోలెడు ఆనందపడిపోయింది. హడావుడీ చేసింది.

''మీరూ రావడం నాకు చాలా హ్యాపీగా ఉంది. నా ఫ్రెండ్‌కి చెల్లెలయిన మీరు..నాకూ చెల్లెలే! ఫీల్ కంఫర్ట్ హియర్!'' అంది.

చిత్ర మాత్రం ఆ మాటలకు చిరునవ్వయినా నవ్వకుండా గువ్వకళ్లలాంటి కళ్లతో..సూదుల్లాంటి చూపులతో ఇల్లంతా పైకప్పు నుంచి కిందదాకా విమర్శనాత్మకంగా చూసింది.

ఏ వస్తువు ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచి..గోడలను పెయింటింగ్స్‌తో అలంకరించి అందంగా ఉంచింది ఇల్లు.

''ఫ్లాట్ చిన్నదే. మీరు ఎలా ఉంటున్నారోగానీ నేను అపార్ట్‌మెంట్స్‌లో అస్సలు ఉండలేను బాబూ!'' అంది చిత్ర సడన్‌గా.

నా ముఖం చిన్నబోయింది గానీ మాన్య మాత్రం చిరునవ్వు నవ్వింది.

''రండి భోజనం చేద్దాం!'' అంటూ డైనింగ్ టేబుల్ దగ్గరకు వెళుతుంటే ''వద్దు..వద్దు..వెళతాం కొద్దిసేపటిలో..'' అన్నాను.

''భలే దానివే! నేను వంట చేసాను అంద

రికీ! అవి ఎలా ఉన్నాయో మాత్రం చెప్పలేను. మీ అదృష్టం! ఇంకా ఈ కొత్తజీవితం అలవాటు కాలేదు నాకు'' అంది.

''మాన్యకు ఈమధ్యనే మ్యారేజ్ అయింది'' అన్నాను చిత్రను ఉద్దేశించి.

''నా కొత్తకాపురం చూద్దువుగాని రావే అంటే ఇన్నాళ్లకు తీరింది నీకు'' అంది నిష్ఠూరంగా.

వంట చాలా బాగా చేసింది మాన్య. ''దొండకాయ కూర చాలా బాగుంది'' అన్నాను మెచ్చుకుంటూ.

మాన్య 'థాంక్స్' చెప్పబోతుంటే..చిత్ర ఉన్నట్టుండి మా మాటల మధ్యలో దూరి ''ఎందుకు మన ఇంట్లో కూడా ఇలాగే ఉంటుంది కదా?'' అంది.

చిత్ర ఎవర్ని మెచ్చుకున్నా భరించలేదు అన్న విషయం నాకు తెలిసిందే అయినా మాన్య ఏమనుకుందోనని కంగారుపడ్డాను.

సేమ్యా పాయసం బాగుంది అంటే ''అదేముంది. చెయ్యటం చాలా తేలిక. అదేమన్నా పెద్ద పిండివంటనా. నెయ్యిలో వేయించి ఇన్ని పాలు పోసి ఉడికిస్తే నిముషంలో తయారవుతుంది'' అంది.

దాంతో మాన్యను మెచ్చుకోవాలంటే భయమేసింది నాకు.

''నా కొత్త పెయింటింగ్స్ చూద్దువుగాని రావే!'' అంటూ నా చెయ్యి పట్టుకుని లోపలి గదిలోకి తీసుకెళుతుంటే ''మీరు పెయింటింగ్స్ కూడా వేస్తారా!'' అంటూ మాతో కలిసి తనూ లోపలికి వచ్చింది చిత్ర.

''రంగులూ..కుంచెలూ ఎదురుగా కనబడ్డాయంటే..కాన్వాస్ మీద ఏదో కెలుకుతూ ఉంటాను. మొన్న ఒకరోజు ఐశ్వర్యారాయ్ బొమ్మ వేద్దామని ఫస్ట్ టైమ్ ట్రయ్ చేసి వేసాక నేనే కడుపు చెక్కలయ్యేలా నవ్వుకున్నాను. ఈవిడ ఎవరో చెప్పమని మా ఆయన్ని అడిగితే 'ఎవరు అంటే ఏం చెప్పను...ఎవరో ఒక అమ్మాయి..అందం కన్నామనసు ముఖ్యం అని అర్థం వచ్చేలా చిత్రించినట్టున్నావ్..ఏదయినా కాంపిటీషన్‌కు పంపిస్తున్నావా' అని అడిగారు'' అంటూ గలగలా నవ్వింది మాన్య.

'ఆయన ఉద్దేశంలో అదొక కురూపి బొమ్మ అనే కదా!' అంటుంటే దాని నిజాయితీ ముచ్చటేసింది నాకు. అది కాలేజ్‌లో ఉన్నప్పుడూ అంతే దాని మీద అదే నెగటివ్ జోక్స్ వేసుకుని పెద్దగా నవ్వి..అందర్నీ నవ్వించేది.

''మీవారు అన్నది కర్రెక్టే..ఇమ్మెచ్యూర్‌గా ఉన్నాయి మీ పెయింటింగ్స్!'' అంది చిత్ర నిర్మొహమాటంగా.

''నిజమేనండీ..ఒప్పుకుంటున్నాను. మెచ్యూరిటీ కొంతయినా రావటానికి ఈ జీవిత కాలం సరిపోతుందో లేదో..ఎందుకంటే ఆర్ట్ అంటే అదో ఓషన్ కదా!'' అంది సిన్సియర్‌గా.

''ఇవి ఎలా వెయ్యాలో ఒక్కసారి నాకు చూపించండి. మీరు చూస్తుండగానే మిమ్మల్ని మించిపోతాను'' అంది తల ఎగరేస్తూ గర్వంగా చిత్ర.

ఆ సమయంలో 'చూసి నేర్చినది విద్య. నేర్పుతో చేసినది కళ' అన్న మాటలు క్లాసు పుస్తకంలో చదువుకున్నవి గుర్తుకొచ్చాయి.

'దీన్ని ఎందుకు వెంటబెట్టుకుని వచ్చానా?' అని అక్కడ ఉన్నంతసేపూ బాధ పడుతూనే ఉన్నాను. 'వదిలితేగా..తుమ్మ బంక!' అనిపించింది.

సాయంత్రం నాలుగు అవుతుండగా..''ఉండవే! మావారు వస్తారు!'' అని ఆపింది. మాటల్లోనే వచ్చాడు శ్రీహరి. అందంగా అచ్చం సినిమా హీరోలా ఉన్న ఆయన్ని కళ్లార్పకుండా చూసింది చిత్ర.

వాళ్లది 'లవ్ మ్యారేజ్' అని నేను అంతకుముందే చెప్పి ఉండటంతో అది కాఫీ తేవటానికి కిచెన్‌లోకి వెళ్లినప్పుడు నా చెవి దగ్గరకు చేరి ''మీ ఫ్రెండ్ మాన్యను ఏం చూసి ప్రేమించాడే ఈయన?'' అని అంతలోనే ''ఆ! ఆయన అయినా చూడగానే అందగాడిలా కన్పిస్తాడుగానీ మరీ అంత అందగాడేం కాదు...ఆ ముక్కు చూసావా..బుర్ర ముక్కు! మీసాలున్న మగవాళ్లంటే నాకు అస్సలు ఇష్టం ఉండదు బాబూ!'' అంది.

''కానీ దానికి ఇష్టం! అందుకే చేసుకుంది'' అన్నాను పదునుగా.

దాంతో మళ్లీ మాట్లాడలేదు చిత్ర.

'ఇంకొకసారి ఎప్పుడూ దీన్ని వెంటబెట్టుకుని ఎక్కడికీ వెళ్లకూడదు' అని మనసు



## నిషా రాణిస్తుందా?

టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా రాణిస్తున్న కాజల్ అగర్వాల్ చెల్లెలు నిషా అగర్వాల్ కూడా తెరంగేట్రం చేస్తోంది. వరుణ్ సందేశ్‌తో కలిసి 'ఏమైంది ఈవేళ' అనే సినిమాలో నటిస్తున్న నిషా- ఇందులో ఓ ముద్దు సీన్ కూడా చేసేసిందిట. మొదటి చిత్రంతోనే జనాల్లో క్రేజ్ సంపాదించుకోవాలంటే ఇలాంటిదేదో చేయాలని ఆరాటపడుతున్నదన్న మాట నిషా. మరి అక్క అంతటి స్టార్ అవుతుందో లేదో ఆ సినిమా విడుదలయ్యాకగాని తెలియదు.

లోనే చెంపలు వాయించుకున్నాను ఇంటికెళ్ల గానే.

★ ★ ★

చిత్రకు నాకు ఇద్దరికీ ఒకేసారి పెళ్లిసంబంధాలు చూడటం మొదలుపెట్టారు.

మా ఇంట్లో మా బాబాయి వాళ్ల ఇంట్లో ఇప్పుడు..శాఖలు, గోత్రాలు, జాతకాలు, వంశ వివరాలు, చుట్టరికాలు తిరగేయడం ఇవే ముఖ్యమైన కబుర్లు, చర్చలు అయి కూర్చున్నాయి.

నన్ను చూడటానికి ఇప్పటివరకూ ఇద్దరు పెళ్లికొడుకులు వచ్చి వెళ్లారు. చిత్రకూ అంతే..ఇద్దరో, ముగ్గురో!

నాకొచ్చే సంబంధాల గురించి పెద్దవాళ్లు మాట్లాడుకుంటే కళ్లు విప్పుకుని చెవులు ఒప్పగించి చాలా ఆసక్తిగా వినేది చిత్ర. దానికి మంచి మొగుడు దొరకాలన్న ఆసక్తికన్నా నాకెక్కడ గొప్ప సంబంధం వస్తుందో అన్న ఆందోళన చిత్ర కళ్లల్లో ఎక్కువగా కనిపించేది.

కొద్దిరోజుల తేడాతో మా ఇద్దరికీ పెళ్లిళ్లు సెటిల్ అయ్యాయి. ఇద్దరికీ మంచి సంబంధాలే వచ్చాయి.

అయినా తృప్తి లేదు చిత్రకు. అది తన మాటల్లో తనదైన స్టయిల్‌లో అవకాశం దొరికినప్పుడల్లా వ్యక్తం చేస్తూనే ఉండేది.

''బావగారు పచ్చని పసిమి అని మురిసిపోకు అక్కా...మగవాళ్లు చామనఛాయ రంగులో ఉంటేనే బాగుంటారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగాలంటే ఇప్పుడు జనం భయపడిపోతున్నారు. తుమ్మితే ఊడిపోయే ముక్కుల్లా ఉన్నాయట ఆ జాబ్‌లు. మీ అత్తగారూ, మామగారూ ఏంటలా టాటా, బిర్లా లెవెల్లో పోజుగొడుగుతున్నారు. వాళ్ల క్లాస్ చూపించుకోవడానికా?'' అంటూ ఇలా ఏదో ఒక కామెంట్ చేస్తూ ఉండేది. అన్నిటికీ ఓ చిరునవ్వునే నేను సమాధానంగా ఇస్తుండేదాన్ని.

చిత్ర కాబోయే భర్త సుధాకర్ చూడగానే 'మంచిమనిషి' అనిపించేలా చక్కటి మాట తీరు, మర్యాద మన్ననలే గాక సునిశిత హాస్యం, హుందాతనంతో ఆకర్షణీయంగా కూడా ఉన్నాడు. అయినా చిత్ర ముఖంలో అతనిపట్ల ఇష్టం, ప్రేమ, గౌరవం కనిపించవు.

తన మనసు నిండా అసంతృప్తి, అసూయ, చిరాకు నిండివుంటే ఇంక వాటికి స్థానం ఎక్కడుంటుంది?

ఆ సాయంత్రం నా ఫ్రెండ్ మాన్యకు ఫోన్ చేసి నా మ్యారేజ్ ఫిక్స్ అయిన విషయం చెప్పాను. ''నా పెళ్లయిన ఇరవై రోజులకే మా కజిన్ చిత్ర పెళ్లి కూడా!'' అని చెబితే

''అవునా?!'' అంటూ అది 'కంగ్రాట్స్' చెప్పి వివరాలు అడిగింది.

అన్నీ విని ''చిత్ర హ్యాపీనా?'' అని అడిగింది అదోలా నవ్వుతూ.

''తను నాకు ఒక పట్టాన అర్థమయితే కదా నీకు చెప్పటానికి. తన ఉడ్‌బీని నా ఉడ్‌బీని త్రాసులో చెరొకప్రక్కా వేసి తూకం వేసే పనిలో ఉంది ప్రస్తుతం!'' అని నేను అనగానే!

''నీ పరిస్థితి ఎలా ఉండివుంటుందో నేను ఊహించగలనులే...రాబోయే కొత్తబంగారులోకం గురించి కలల్లో తేలిపోయే ఛాన్స్ లేకుండా తన మాటలతో నువ్వు డిస్టర్బ్ అవుతున్నా వనుకుంటా..ఐ పిటీ యూ!'' అంది.

''నీకు నన్ను చూసి జాలేస్తుంటే..నాకు చిత్రను చూసి



## మలైకా మాట!

ఐటమ్ సాంగ్‌ల స్పెషలిస్టు మలైకా అరోరాఖాన్‌కి ఇటీవల వచ్చిన 'దబంగ్' సినిమా పాట కూడా భలే క్రేజ్ తెచ్చిపెట్టింది. ఇంత హాట్ హాట్‌గా కనిపించే మలైకాకి పార్టీలు, కాండిల్ లైట్ డిన్నర్‌లు లాంటివి తెగ నచ్చుతాయని అంతా అనుకోవచ్చు. కానీ మలైకాకి మాత్రం కాండిల్ లైట్ డిన్నర్లంటే మహచెడ్డ చిరాకట. ఆ మసక మసక వెలుగులో ఏం తింటున్నామో తెలిని అవస్థ పడుతూ ఎంజాయ్ చేయడం ఏంటో నాకర్థం కాదంటుంది మలైకా. ఎంచక్కా చక్కటి వెలుగులో మనకి నచ్చే ఐటమ్స్‌ని కళ్లారా చూస్తూ కడుపార తింటే ఆ ఆనందమే వేరంటుంది. నిజమే కదా!

జాలేస్తోంది. కొంతమంది విషయంలో వాళ్ల మనస్తత్వమే వాళ్లకు శత్రువు ఎలా అవుతుందో కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది ఇక్కడ నాకు రోజా!'' అన్నాను నేను.

''యూ ఆర్ కరెక్ట్! నువ్వన్న మాటకు ఇంకొంచెం పొడిగించి చెపితే వాళ్ల మనస్తత్వం వాళ్లకు మాత్రమే కాదు. వాళ్లతో కలిసి బతుకుతున్న వాళ్లకు కూడా శత్రువే అని చెప్పాల్సి వస్తుంది. ఆ లెక్కన ప్రస్తుతం నువ్వు టార్గెట్..ఆ తర్వాత ఆమె హజ్బెండ్..''

''నిజమే..!''

''సర్లే..వేరే వాళ్ల గురించి మనం ఎంత బుర్రలు బద్దలుగొట్టుకున్నా మన తల బొప్పికట్టడమే తప్ప అవతలి వాళ్లలో కించిత్తు కూడా మార్పురాదు. ఎనీ హౌ కంగ్రాచ్యులేషన్స్ వ్గైన్. ఎవరి గురించీ ఎక్కువగా ఆలోచించకుండా మీ కాబోయే ఆయన గురించే ఎక్కువగా ఆలోచిస్తూ స్వీట్‌డ్రీమ్స్‌లో తేలిపో! మధురానుభూతుల్ని అందుకునే ఈ అవకాశం జీవితంలో ఒక్కసారే వస్తుంది. ఉంటాను. బై!'' అని ఫోన్ పెట్టేసింది మాన్య.

తనతో మాట్లాడాక నా మనసెందుకో దూదిపింజలా తేలికయింది.

★ ★ ★

నేను పెళ్లయ్యాక మావారితో హైదరాబాద్‌లో ఉంటున్నాను. చిత్ర నిజామాబాద్‌లో ఉంటోంది.

కలుసుకునేది ఏ పండగకో..ఫంక్షన్‌కో ఇద్దరం పుట్టిళ్లకు వెళ్లినప్పుడు మా ఊళ్లోనే అయినా..ఫోన్‌లో మాత్రం మాట్లాడుకుంటూ ఉంటాం.

తనే రెండు, మూడు రోజులకొకసారి ఫోన్ చేస్తుంటుంది. అన్నిసార్లు తను ఫోన్ చేస్తుంటే..నేను చేయకపోతే బాగుండదని అడపాదడపా చేస్తుంటాను నేను.

అది చేసినప్పుడల్లా తరచి తరచి ప్రశ్నలేస్తూ నా సంసారం సంగతులు తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తూ ఉంటుంది.

''మీవారూ నువ్వూ బాగుంటారా..ఆయన నిన్ను బాగా చూసుకుంటారా?'' అని అడుగుతుంది.

'ఆయన నన్ను చూసుకునేది ఏమిటి..నేనే ఆయన్ని చూసుకుంటూ ఉంటాను బాగా' అంటాను జోవియల్‌గా.

నా జోక్ అర్థం కానిదానిలా 'మా వారికి మాత్రం నేనంటే ప్రాణం..' అంటుంది. మొన్న ఒకరోజు అది ''మీవారికి జీతం ఎంతొస్తుందే...'' అనడిగితే-

''ఏమో! నేను అడగలేదు ఎప్పుడూ..మగవాడి జీతం అడగకూడదు అంటారుగా...అందులో మొగుడిజీతం అస్సలు అడగకూడదు'' అన్నాను నేను.

''మా వారికి డబ్బయి వేల దాకా వస్తాయి. కారు కొందాం అన్నారు ఆ మధ్యన. నేనే 'ఇప్పుడే వద్దులెండి' అన్నాను. కొంటే ఒకేసారి ఏ ఐకానో, హుండయిజాజో కొనాలి గానీ మారుతి..సాంత్రో ఇలాంటి చెత్తబండ్లు ఎందుకు దండగ!' అంటే -

''మేము ఆ చెత్తబండే కొన్నాం ఈమధ్యన..మారుతి జెన్..!' అన్నాను ఠక్కున.


''కారు కొన్నారా మీరు?!'' అంది అదోలా మాటను సాగదీస్తూ.

అది అలా అన్నాక నాలుక కరుచుకున్నాను నేను.

చిత్ర ఇప్పుడు మళ్లీ ఫోన్ చేసింది. నిన్ననే! మాట్లాడి మళ్లీ ఎందుకు చేసిందా అనుకు

## నవనీత్ పెళ్లి?

టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి దాదాపు ఏడెనిమిదేళ్లు అవుతున్నా నవనీత్ కౌర్‌కి అంతగా కలిసిరావడం లేదు. ఇటీవల కాలంలో అయితే తెలుగు తెరకి కనుమరుగైనట్టే. తమిళంలోనూ అవకాశాలు వచ్చినా అవీ మేలు చేయలేదు. అందుకనే కాబోలు ఇంకెందుకాలస్యం, హాయిగా పెళ్లిచేసుకుని గృహిణిగా సెటిల్ కావాలని అనుకుంటున్నట్టుగా వుంది. మహారాష్ట్రకి చెందిన ఓ రాజకీయ నాయకుడిని నవనీత్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్టు సినీజనాల గుసగుసలు. ఈ పంజాబీ అమ్మాయి మరాఠీ వారి ఇంట కోడలుగా అడుగుపెట్టబోతోందన్నమాట.



న్నాను.

''పెళ్లయి ఏడాదిన్నర అవుతోంది కదా..ఏమయినా విశేషమా నీకు?'' అని అడిగింది.

''లేదే?''

''నాకు రెండో నెల!''

''అవునా..కంగ్రాచ్యులేషన్స్!'' అన్నాను ఆనందోద్వేగాలతో.

''మనస్ఫూర్తిగానే చెబుతున్నావా?''

''అదేం మాట!?''

''ఆ..ఏం లేదు. నీకన్నా చిన్నదాన్ని కదా..నాకు ప్రెగ్నెన్సీ వచ్చింది ముందు! నువ్వేమన్నా ఫీల్ అవుతున్నావేమోనని''

నాలో చటుక్కున అసహనం తొంగి చూసింది నాకే తెలియకుండా.

''చిత్రా..నీ వే ఆఫ్ థింకింగ్ మారాలే-!'' అన్నాను.

అయినా నా మాటల ఫోర్స్ దాని మీదేమీ పనిచేయలేదు.

లొడలొడా తన ధోరణిలో తను ఏదేదో మాట్లాడుకుంటూ వెళ్లిపోయింది.

హింట్ ఇచ్చినా డైరెక్ట్‌గానే అన్నా కూడా అర్థం చేసుకోలేని వాళ్లకు ఏం చెప్పీ ఏం లాభం?

★ ★ ★

చిత్రకు ఆడపిల్ల పుట్టిందని తెలిసి అభినందించాను.

బారసాల ఫంక్షన్‌కు వెళ్లినప్పుడు ''ఏమయినా విశేషమా?''

అని పిన్ని అడిగితే ''మూడో నెల!'' అన్నాను సిగ్గుపడుతూ.

చిత్ర ముఖంలో రంగులు మారాయి.

''నాకు ఆడపిల్ల పుట్టింది గానీ..నీకు మగపిల్లవాడు పుడతాడేమోలే..అయినా మగపిల్లల కన్నా ఆడపిల్లలే నయం..'' అంది అంతలోనే.

ఆశ్చర్యపోయాను నేను ఆ మాటలకు.

చిత్ర మనసు ఈసారి మరింత విచిత్రంగా అనిపించింది నాకు.

కాసేపు కూర్చుని..నేను వెళ్లబోతుంటే..పిన్ని నన్ను పంపించటానికి కన్నట్లు మాట్లాడుతూనే గేటు దాకా వచ్చింది.

చిత్ర గురించి చెబుతూ..''ఈ చిత్రకు ఏమయిందో ఏమిటో తెలీదే..మనిషి అంతకంతకూ ఎండుకొనిపోతూ పుల్లలా అయిపోతోంది. ఇలాంటి పరిస్థితిలో గర్భం అంటే 'ఎలా బయటపడుతుందా?' అని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని భయపడుతూ ఈ తొమ్మిది నెలలూ కాలం గడుపుతూ వచ్చాం. ఏమయినా జబ్బా- ఏదయినా జీవిత సమస్యలా అంటే అదీ లేదు. అత్తింట్లో ప్రేమకూ, డబ్బుకు దేనికీ కొరత లేదు. అల్లుడు కూడా చాలా మంచివాడు. ఎంతమంది డాక్టర్లకు చూపించినా ఏ జబ్బూ లేదంటారు'' అంది బాధపడుతూ.

ఏమని సమాధానం చెప్పి పిన్నిని ఊరడించను నేను? చిత్రను చాలా రోజులుగా నేనూ గమనిస్తున్నాను.


మనిషి బక్కగా అయింది. కళ్లు లోపలికి పోయి కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడ్డాయి. ముఖంలో కాంతి లేదు.

పిన్ని కూడా ఇప్పుడు అదే మాట అనడంతో ఏదో చెప్పి తనను నెమ్మదిపడేలా చేసాను గానీ నా మనసులో మాత్రం నేను- 'తులాభారం ప్రభావం ఇది! ఎవరి జీవితంతో వాళ్లు సంతృప్తిని, సంతోషాన్ని పొందకుండా అస్తమానం ఇతరుల జీవితాలలోకి తొంగి చూస్తూ కంపారిజన్ మొదలుపెడుతుంటే ఇక దానికి అంతూ పంతూ ఉంటుందా? ఆ తులాభారం బ్రతుకుభారమై పోదూ? కోరి సమస్యలను కొని తెచ్చుకోవటం అంటే ఇదే కాదూ-? ఆత్మీయనేస్తంలా ఎప్పుడూ చల్లగా మన వెంట ఉండాల్సిన మనసును..మనకు మనమే శత్రువుగా మార్చుకుంటే..ఇక బతుకంతా కృంగిపోవటమేగా? అనుకుంటూ నడుస్తుంటే నా పర్స్‌లో నుంచి సెల్‌ఫోన్ మోగింది. తీసి చూస్తే 'మాన్య!'

'ఎలా ఉన్నావే?' అని అడిగి..అదీ ఇదీ కాసేపు మాట్లాడి ''అన్నట్టు మీ కజిన్ చిత్ర ఎలా ఉందే?'' అని అడిగింది.

తన విషయంలోనే గుండె బరువుతో ఉన్నానేమో ఒక శ్రోత అనుకోకుండా దొరికేసరికి..నా బాధను దానితో షేర్ చేసుకుని తాత్కాలిక ఉపశమనం పొందాను.

○



## అక్రమ్‌కి నచ్చిన సుస్మిత

**మాజీ విశ్వసుందరి-బాలీవుడ్ గ్లామరస్ స్టార్ సుస్మితాసేన్‌తో గనక తనకి ఏదైనా సినిమాలో కలిసి నటించే చాన్స్ వస్తే ఎంతో సంతోషంగా అనిపిస్తుందని ఇటీవల ఓ సందర్భంలో సెలవిచ్చాడు పాకిస్తాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్. ఆమధ్య వీళ్లిద్దరూ కలిసి ఓ టీవీ కార్యక్రమం హోస్టులుగా వున్నప్పుడు కూడా ఇద్దరూ బాగా 'దోస్తు'లయ్యారనే వార్తలు వచ్చాయి. అయితే వాటిని వెంటనే ఖండించారిద్దరూ. తాజాగా వసీం అక్రమ్ ఇప్పుడు 'సుస్మితా సేన్ నిజంగా ఎంతో అందమైన అమ్మాయి' అంటూ పొగుడుతుంటే జనాలు రకరకాలుగా ఊహించేసుకోరా మరి?**